విశాలాంధ్ర విజయనగరం

పేజి నెం. 8

ఆదివారం 16, మార్చి 2025

నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్‌ను కలిసిన ఎమ్మెల్యే లోకం మాధవి

విశాలాంధ్ర-విజయనగరం : నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు సహకరించాలని ఎమ్మెల్యే లోకంనాగమాధవి జిల్లా ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ ఏ.బాబుని కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా "స్వర్ణాంధ్ర 2047" విజన్‌లో భాగంగా నియోజకవర్గంలో అభివృద్ధి, వ్యవసాయం, ఆర్థిక పురోగతి, పర్యాటకం తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. నెల్లిమర్ల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని ఏ.బాబుని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కె.బంగార్రాజు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఢిల్లీలో ఈనెల 20 నుండి 23 వరకు జరుగనున్న ఖేలో ఇండియా క్రీడా పోటీలకు ఉమ్మడి విజయనగరం జిల్లా నుండి ముగ్గురు పారా క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.దయానంద్ లు తెలిపారు. శనివారం జిల్లా క్రీడాభివృద్ధి కార్యాలయంలో పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ గత నెల చెన్నైలో జరిగిన 23వ జాతీయ స్థాయి పారాలింపిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కిల్లక లలిత, దొగ్గా దేముడు నాయుడు, సుంకరి దినేష్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో ఖేలో ఇండియా పోటీలకు ఎంపికయ్యారని, వీరిలో కిల్లక లలిత ఇప్పటికే ఢిల్లీలో జరుగుతున్న వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో ఆడేందుకు వెళ్లగా మిగిలిన ఇద్దరు త్వరలో ఢిల్లీ బయలుదేరి వెళ్ళానున్నారని తెలిపారు. ఖేలో ఇండియా పోటీలలోనూ బాగా రాణించి పతకాలను సాధించాలని ఆకాంక్షించారు.

వినియోగదారుల రక్షణ చట్టాన్ని పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : భీశెట్టి

చట్టం వివరాలు విడుదల చేసిన పౌర వేదిక ప్రతినిధులు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : భారత దేశంలో అన్నివర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో అండగా నిలిచే వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు గార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌర వేదిక కార్యాలయంలో వినియోగదారుల రక్షణ చట్టం దాని ఉపయోగాలు అనే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ మార్కెట్ లో అంతులేని మోసాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ఆన్లైన్ లో జరిగే మోసాలకు వినియోగదారులు పెద్ద సంఖ్యలో బలయిపోతున్నారని, అన్ని రకాల మోసాలను అరికట్టేందుకు ప్రజలముందుకు 1985 వినియోగదారుల రక్షణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వినియోగదారుల ఫోరాలని ఏర్పాటుచేసిందని, 2019లో మరోసారి చట్టంలో మార్పులు కూడా చోటు చేసుకున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా గాని, మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా గాని విస్తృతంగా ప్రచారం చెయ్యకుండా విలువైన చట్టానికి తూట్లు పొడుస్తుందని భీశెట్టి ఆరోపించారు,వినియోగదారుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజలను చైతన్యవంతులను చెయ్యాలని కోరారు,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వినియోగదారుల చైతన్యం కోసం రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో పౌర వేదిక ప్రతినిధులు జలంత్రి రామచంద్ర రాజు, పిడకల ప్రభాకరరావు,తుమ్మగంటి రాంమోహన్ రావు,ఇప్పలవలస గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి

ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలుకుదాం... కొత్తవలస తహసీల్దార్ నీలకంఠరావు

విశాలాంధ్ర-కొత్తవలస : పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంఠరావు, ఎంపీడీఓ పి.రమణయ్యలు తెలిపారు. కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ విధానం ద్వారా ప్రజారోగ్యం కాపాడొచ్చునని, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, తడి-పొడి చెత్త వేరుచేయడం, ఎస్డబ్ల్యూపీసీ సెంటర్ల ద్వారా తయారైన సహజ ఎరువు వినియోగం వంటి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ ను నిషేదిద్దాం-ప్లాస్టిక్ వస్తువులను పునర్ వినియోగించి పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాలను ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. జ్యూట్, క్లాత్ బ్యాగులను వినియోగించి పాలిథీన్ వాడకం అరికట్టాలన్నారు. అనంతరం సర్పంచ్ ఎర్రయ్య రామస్వామి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. జంక్షన్లోని సులాబ్ కాంప్లెక్స్ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను, ప్లాస్టిక్ వస్తువులను పునర్వినియోగం చేస్తూ గృహాలంకరణ వస్తువులుగా రూపొందించడంపై పంచాయతీ సిబ్బందిని అధికారులు అభినందించారు. కార్యక్రమంలో ఈఓ పీఆర్డీ శ్రీదేవి, పంచాయతీ ఈఓ బి.శైలజ, వెలుగు ఏపీఎంలు ఉమామహేశ్వర రావు, వెంకటరమణ, పలువురు వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లిమర్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠామకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ బి సుదర్శనరావు తన కార్యాలయంలోని సిబ్బందితో కలిసి శనివారం కార్యాలయం లోని అన్ని గదులు, ఆవరణం ప్రదేశాలను శుభ్రపరచడం జరిగింది. సిబ్బందితో కలసి ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రతలో భాగస్వాములము అవుతామనీ కార్యాలయ సుభ్రతలో మావంతుగా బాధ్యత తీసుకొంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటీ జగన్, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం శ్రీను, ఉప తహశీల్దార్ సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ సిబ్బంది పరిశుభ్రత పాటించి తహశీల్దార్ ఎం శ్రీను చీపురు పట్టి పరిసరాలు పరిశుభ్రత చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు.ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజల రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అడ్డంకులు లేకుండా చేయడం వంటివి ఈ కార్యక్రమంలో భాగమని అన్నారు. ప్రతి నెల ఒక కొత్త అంశం తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి, తహశీల్దార్ ఎం.శ్రీను, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశిభూషణ్, ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. శనివారం గంటస్తంభం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనను జిల్లా ప్రత్యేక అధికారి బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్, ఆర్డిఓ దాట్ల కీర్తి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ మహమ్మారి అధికంగా వ్యాపిస్తుందని అన్నారు. అందువల్లనే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం

లబ్ధిదారునికి రూ.2,07,952 లక్షల చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-రాజాం/రేగిడి : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం రేగిడి మండలం సంకిలి గ్రామానికి చెందిన బట్న రవి అనే అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అవ్వడంతో ఆసుపత్రి చికిత్స అనంతరం వారికి రూ.2,07,952 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును రాజాం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో లబ్ధి దారుడికి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో మంది నిరు పేదలకు సంజీవనిగా నిలుస్తుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు,నంది సూర్య ప్రకాశరావు, దూబ ధర్మారావు, శాసపు రమేష్ కుమార్ ,దుప్పలపూడి శ్రీను, కొయ్యన జగదీష్ , ముగడ శ్రీను ,నాగల్ల అప్పలనాయుడు, బలిమి ఉమా, రౌతు వెంకటరమణ, రఘు మండల గణపతి, కొయ్యన జగదీష్ ,రమేష్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి నడుం బిగిద్దాం : ఎంపీడీఓ సిహెచ్.సూర్యనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ని నిర్మూలించే దిశగా ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన వేపాడలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే వేపాడ జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి వల్లంపూడి మీదుగా వేపాడ సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ కవర్లో ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు,40 మైక్రో లోపల ఉండే ప్లాస్టిక్ మట్టిలో కలవదని అందువలన పర్యావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలని సూచించారు.ప్రతి ఇంటి సభ్యులు మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని బహిరంగ మలవిసర్జన చేయకూడదని ప్రజలకు సూచించారు.చేతులను శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు.దుకాణ దారులకు ప్లాస్టిక్ కవర్లు వాడరాదని చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం వేపాడ సచివాలయం వద్ద మానవహారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ జె.రాములమ్మ, ఈ ఓపిఆర్డి రవి, మండల విద్యాశాఖ అధికారులు ఏస్.నాగభూషణరావు, పి.బాలభాస్కరరావు మండల వ్యవసాయ అధికారి సి.బి.యస్వంతరావు, ఏపిఎం సూర్యనారాయణ, ఏపీఓ ఆదిలక్ష్మి, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్లి రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది,క్లాత్ మిత్రాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు.. జిరాయితీ భూములవుతాయా..!

- త్వరలో పూర్తి కానున్న పైలెట్ విలేజ్ రీసర్వే

- మొ.కా.సా. కొత్తవలస రీసర్వేలో వాస్తవ నివేదిక వచ్చేనా..!

విశాలాంధ్ర -జామి : మండలంలో ఎక్కడా లేనంత ప్రభుత్వ భూమి ఆ రెవెన్యూలో ఉంది. గతంలో కనీసం సాగుతప్ప ఎటువంటి యామాన్య హక్కులు లేని వందల ఎకరాల ఈరెవెన్యూలో అప్పటి రెవెన్యూ అధికారుల కృషితో నేరుగా పట్టాలను పొందడమే కాకుండా ఆన్‌లైన్ కూడా చేయించుకుని రైతులు ఆనందంగా ఉన్నారు. అదే మొకాసా కొత్తవలస రెవెన్యూ భూములు. ఈభూములను గతంలో మొకాసా భూములుగా పిలిచేవారు. అసలు విషయానికి వస్తే ఈరెవెన్యూలో సాగు చేస్తున్న భూములలో ప్రభుత్వ భూములు, సాగు చేయకుండా ఖాళీగా ఉన్న స్థలాలు కూడా ఉన్నాయి. తాజాగా మండలానికో గ్రామాన్ని రీసర్వేకు పైలెట్ విలేజ్‌గా ప్రకటించిన నేపథ్యంలో మొకాసా కొత్తవలసను ఎంపిక చేసారు. ఇప్పటికే రీసర్వే దాదాపు పూర్తి కావచ్చింది. ప్రస్తుతం విఆర్‌వో భూముల యాజమాన్యంను, సాగుదారు

లను గుర్తించే పనిలో ఉన్నారు.

ప్రభుత్వ భూముల సంగతేంటో..? ఈరీ సర్వేలో ప్రభుత్వ భూములను తప్పనిసరిగా గుర్తించాల్సి ఉంది. ఇదే సమయంలో ఖాళీగా ఉన్న స్థలాలను రీసర్వేలో నమోదు చేసుకున్నారు. కానీ రసీర్వే అనంతరం ఆయా ప్రభుత్వ ఖాళీ స్థలాలలో నిర్మాణాలు చేపట్టడం విశేషం. ఇదిలా వుండగా ప్రభుత్వం 2019కు ముందు ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేస్తే వాటిని క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశమ ఇవ్వడం ఆక్రమణ దారులకు కలిసి వచ్చింది. ఇప్పటికే ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపట్టడంతోపాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిని రెవెన్యూ అధికారులు ఏవిదంగా పరిగణిస్తారో వారికే తెలియాలి. ప్రభుత్వ భూములను ప్రభుత్వ భూములుగా నమోదు చేస్తారా.. లేక జిరాయితీ భూములుగా మారుస్తారా అనేది గ్రామాలలో పెద్దలే ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొంది.

చేపల పెంపకం ద్వారా ఉపాధి

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : చేపల పెంపకం ద్వారా ఉపాధి పొందేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. దీనికోసం అందుబాటులో ఉన్న అధునాతన విధానాలను వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక మహిళా ప్రగతి ప్రాంగణంలో జిల్లా సమాఖ్య, సెర్ప్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ విధానాన్ని (సిఏఎస్) మంత్రి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ప్లాంట్ పనితీరును, చేపలు పెంచే విధానాన్ని, ఫారమ్ పాండ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కొత్త విధానాన్ని ఏర్పాటు చేసిన ఉదయ్ ఆక్వా ప్రతినిధులతో, డిఆర్డిఏ అధికారులతో చర్చించారు. ఆర్‌శేటిలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగులతో ముచ్చటించారు. వారికి ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, వెలుగు 2.0 కార్యక్రమం ద్వారా మహిళల జీవనోపాదులు పెద్ద ఎత్తున పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. డ్వాక్రా మహిళల ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తున్నామని అన్నారు. పెద్ద ఎత్తున రుణాలను ఇవ్వడమే కాకుండా, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సిఏఎస్ విధానంలో చేపలను పెంచడం ద్వారా ఏడాది పొడవునా ఉపాధి పొందవచ్చునని చెప్పారు. ఈ యూనిట్ ఖరీదు రూ.4.4 లక్షలు కాగా రూ.2.9 లక్షలు రుణం పొందవచ్చునని సూచించారు. మొదట 8 నెలల తరువాత ఆదాయం వస్తుందని, ఆ తరువాత ప్రతీ 4 నెలలకు ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి. ఎ.కల్యాణచక్రవర్తి, ఏపిడి.సావిత్రి, నాబార్డు డిడిఎం నాగార్జున, ఉదయ్ ఆక్వా సిఈఓ ఉదయ్, డిపిఎంలు, ఏపిఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాట్సప్ ద్వారానే ప్రజలకు ప్రభుత్వ సేవలందాలి

ప్రభుత్వ సేవలకోసం కార్యాలయాలకు వచ్చే పరిస్థితి వుండరాదు

వార్డు సచివాలయాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి డా.ఏ.బాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వ సేవల కోసం ప్రజలు గ్రామ, వార్డు సచివాలయాలకు రానవసరం లేకుండా రానున్న రోజుల్లో అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ ద్వారానే అందించాలని రాష్ట్ర జి.ఎస్.టి., సహకార శాఖల కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి డా.ఏ.బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా సిబ్బందివ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సేవలను సులభతరం చేసేందుకు వాట్సప్ గవర్నెన్స్ ను తీసుకువచ్చిందని, దీనిపై సచివాలయం పరిధిలోని ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించి, ప్రతి ఇంటి వద్ద వాట్సప్ గవర్నెన్స్ నెంబరు వుండాలని, దాని ద్వారా ఎలా సేవలు పొందవచ్చో వారికి అవగాహన కలిగించాలని ఆదేశించారు. వచ్చే పర్యటన సమయానికి వాట్సప్ లో లేని సేవల కోసం మాత్రమే సచివాలయానికి దరఖాస్తులు అందాలని, వాట్సప్ గవర్నెన్స్ కింద అందించే సేవలన్నీ ఇంటి నుంచి పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం నగరానికి వచ్చిన జిల్లా ప్రత్యేక అధికారి డా.ఏ.బాబు నగరంలోని ప్రదీప్ నగర్ ప్రాంతంలో వున్న 41వ నెంబరు వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తో కలసి మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలపై సచివాలయ సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. ఫించన్ల పంపిణీ జరుగుతున్న తీరు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేలు చేపడుతున్న తీరును సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. పలు సర్వేల్లో ఒకే విధమైన సమాచారాన్ని ఆయా కుటుంబాల నుంచి సేకరించాల్సి వున్నందున ఒక ఇంటికి వెళ్లినపుడు అన్ని సర్వేలకు అవసరమైన సమాచారాన్ని ఒకేసారి తీసుకోవాలని తద్వారా సమయం, శ్రమ ఆదా అవుతాయన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని వార్డు సచివాలయాల్లో పెద్ద ఎత్తున సిబ్బంది అందుబాటులో వున్నందున పట్టణ ప్రాంత మహిళలకు జీవనోపాధులు కల్పించే ప్రాజెక్టులను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను, పథకాలను వినియోగించుకొనేలా ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలని తద్వారా ప్రయోజనం పొందవచ్చన్నారు. వార్డు సచివాలయాలను పరిశుభ్రంగా వుంచే బాధ్యత సిబ్బందిపైనే వుంటుందన్నారు. తమ ఇంటినెలా శుభ్రంగా వుంచుతారో సచివాలయాన్ని కూడా అదేవిధంగా పరిశుభ్రంగా వుంచడం అవసరమని, ఇందులో పనిచేసే సిబ్బంది ఆరోగ్యంగా వుండాలన్నా కార్యాలయం పరిశుభ్రంగా వుండటం అవసరమన్నారు. కార్యాలయ గోడలపై అతికించిన కాగితాలు, నోటీసులను తొలగించి శుభ్రంగా వుంచాలని ఆదేశించారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, ఇతర పరికరాలు సరైన కండిషన్‌లో వుంచడంలో సిబ్బంది తగినశ్రద్ధ చూపాలన్నారు.నగరంలో ఆస్తి పన్ను వసూళ్లపై కూడా జిల్లా ప్రత్యేక అధికారి డా.బాబు ఆరా తీశారు. పన్ను వసూళ్లలో మంచి పనితీరు కనబరచిన సిబ్బందిని ప్రోత్సహించేందుకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని కమిషనర్‌కు సూచించారు.ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఆర్.డి.ఓ. కీర్తి, డిసిసిబి సి.ఇ.ఓ. ఉమామహేశ్వరరావు, జి.ఎస్.టి. జాయింట్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతగా ముగిసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మెరకముడిదాం మండలం సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 1నుండి జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శనివారంతో ప్రశాంతగా ముగిసాయి. ఈ పరీక్షలుకు ఆదర్శ కళాశాల, ఎంఎస్ఆర్ కళాశాల, కే జి బి వి కళాశాల, ప్రభుత్వ కళాశాల నుండి విద్యార్థులు హాజరు అయ్యి పరీక్షలు రాశారు. పరీక్షలుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 248,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 195 మంది హాజరు అయ్యారు. పరీక్షలు విజయవంతంగా ముగియటానికి సహకరించిన సిబ్బందికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు నాంది ఫౌండేషన్ క్రీడా సామాగ్రి పంపిణీ

ఎంఈఓఎస్.నాగభూషణరావు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వేపాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాన్హీ ఖాళీ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏస్. నాగభూషణరావు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేందుకే పంపిణీ చేస్తున్నారని,జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 6,7,8,9వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు క్రీడలపై మక్కువ చూపాలన్నారు. ఈమేరకు రెండు టీషర్టు ఒక జత బూట్లు, ఒక జత సాక్షులు, నాప్కిన్సు మొదలగునవి పంపిణీ చేశారన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ-2 పి.బాలభాస్కరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీవల్లి, నాంది ఫౌండేషన్ సిబ్బంది లక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో తేదీ.17.03.25 నుండి 01.04.25 వరకు జరగబోవు 10.వ.తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ నిమిత్తం చేయుచున్న ఏర్పాట్లను జెడ్పిహెచ్ తెర్లం యందు పరిశీలించడం జరిగింది. తెర్లాం మండలంలో 03 పరీక్షా కేంద్రాల లో ఈ పరీక్షల నిర్వహణ జరుగుతుంది.పెరుమాలి ఏపి మోడల్ స్కూల్ లో 150 మంది, జెడ్పిహెచ్ స్కూల్ పెరుమలి యందు 171 మంది, జెడ్పి హెచ్ తెర్లాం యందు 211 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడం జరుగుతుంది. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయి.ఈ పరీక్షల నిర్వహణ నిమిత్తం అన్ని కేంద్రాలలో విద్యార్థులకు బల్లలు, త్రాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్,లైటింగ్ మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ఈఓ-2 ఆర్.పాపారావు, సిఎస్, డిఓ పాల్గొన్నారని ఎమ్ఈఓ జే.త్రినాదరావు విలేకర్లతో తెలిపారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ చికిత్స

విశాలాంధ్ర-బాడంగి : ప్రతిరోజు ఫిజియో థెరపీ చేయడం వల్ల దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఫిజియో థెరపీ డాక్టర్ ఆకాష్ తెలిపారు. స్థానిక ఎంఆర్సి భవనంలో దివ్యాంగులకు శనివారం ఫిజియోథెరపీ చికిత్సను ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా చేతులు కాలు వైకల్యం ఉన్న వాళ్ళకి చిన్నపాటి వ్యాయామం చేయడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. శారీరకంగా మానసికంగా ఎదుగుదలకు కూడా దోహద పడుతుందని అన్నారు. దివ్యాంగులు అంత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు విధిగా వారి పిల్లలను తీసుకువచ్చి ఫిజియోథెరపీ చేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ దొర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు

టు, తేదీ: 15-03-2025

1.శ్రీ పట్టా అప్పలరాజు తండ్రి లేటు రామకృష్ణ... రుణగ్రహీత 2.శ్రీమతి పట్టా దాలమ్మ.... సహ-రుణగ్రహీత ఇద్దరి నివాసం: హౌస్‌నం. సి-132, గుడివాడ గ్రామం, భోగాపురం మండలం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535216.

విషయం: సర్ఫేశీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం

రిఫరెన్స్: రుణ ఖాతా నం. AP/VKP/VJNR/A000000152

డియర్ మేడమ్(లు)/ సర్(లు),

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ఫ్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేడమైనది. అదే క్రింది విధంగా ఉంది:-

1. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి మీకు పంపిన నోటీసులో ప్రస్తావించిన విధంగా స్థిర ఆస్తి(హామీగాపెట్టిన ఆస్తి)కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేశీ చట్టం) మరియు దాని కింద పొందుపరచిన నిబంధనల కింద సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించి **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** ద్వారా తేదీ: **26-07-2023** న రోజువారీ వార్తాపత్రికలు అంటే 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి'లో ప్రచురించిన, తేదీ: **23-07-2024** జారీ చేసిన స్వాధీనత నోటీసును మరియు హామీగా పెట్టిన ఆస్తి వద్ద స్పష్టమైన ప్రదేశంలో అతికించిన నోటీసు ను దయచేసి చదువగలరు.

2. ఈ రోజు వరకు, మీరు మీ బకాయిలను పూర్తిగా హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి చెల్లింపు చేయనందున సర్ఫేశీ చట్టం మరియు దానికింద రూపొందించిన నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తిలో దిగువ పేర్కొన్న భాగాన్ని విక్రయించాలని హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ ప్రతిపాదిస్తోంది. హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ హామీగాపెట్టిన ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని భావిస్తోంది. హామీగా పెట్టిన ఆస్తి అత్యధిక బిడ్/కొనుగోలు ధరను అందించే ఉద్దేశిత కొనుగోలుదారులలో ఒకరికి విక్రయించబడుతుంది. ఇది నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ8,50,000/- (ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** కంటే తక్కువగా ఉండదు.

సీలువేసినబిడ్/ఆఫర్‌ను సమర్పించడానికి చివరి తేదీ:**31-03-2025** మరియు వేలం తేదీ: **02-04-2025.** వేలం నోటీసు తేదీ: **16-03-2025** న రెండు రోజువారీ వార్తాపత్రికలలో అంటే వరుసగా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' మరియు 'విశాలాంధ్ర'లో కూడా ప్రచురించబడింది.

3. మీరు పొందిన రుణానికి సంబంధించి రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలలో పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం **06-03-2025 నాటికి రూ.7,33,137/- (ఏడు లక్షల ముప్పైమూడు వేల నూట ముప్పైఏడు రూపాయలు మాత్రమే)** లను తదుపరి వడ్డీ పీనల్ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు వచ్చిన 15 రోజులలోపు చెల్లించడంలో విఫలమయినట్లయితే ఈ క్రింద పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి వేలం/ప్రైవేట్ ఒప్పందంలో విక్రయించబడుతుందని మేము మీకు నోటీసు ఇవ్వడమైనది. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడినప్పటికీ రిజర్వ్ ధరకు సమానమైన బిడ్ రాలేదు. నిర్ణీత గడువులోగా మీరు మొత్తం బకాయిలను చెల్లించనట్లయితే మీకు తదుపరి ఎలాంటి నోటీసు ఇవ్వబడదు మరియు దిగువ పేర్కొన్న హామీగాపెట్టిన ఆస్తి ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. హామీగాపెట్టిన ఆస్తి విక్రయించగా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తర్వాత హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ కి మీరు చెల్లించాల్సిన రుణం మొత్తంలో ఏదైనా మిగిలి ఉంటే... అది మీ నుండి వసూలు చేయబడుతుందని గమనించగలరు.

స్థిర ఆస్తి యొక్క వివరాలు (హామీగా పెట్టిన ఆస్తి) :

విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, గుడివాడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నం:14(పి), గ్రామకంఠం కిందనున్న అసెస్‌మెంట్ నం.195, హౌస్ నం.సి-132 ఆధారంగా ఉన్న 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి పైకప్పు ఇల్లు కలిగియున్న 223 చదరపు గజాల కొలత స్థలంతో ఉన్న ఆర్‌సిసి పైకప్పు ఇల్లు. కొలతలు ఈ కింది విధంగా: స్థలం యొక్క కొలతలు: తూర్పు నుండి పడమర: 35 1/2 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 56 1/2 అడుగులు. మొత్తం విస్తీర్ణం: 223 చదరపు గజాలు. శ్లాబ్‌తో కూడిన ఇల్లు ప్లింత్ ఏరియా తూర్పు నుండి పడమర: 15 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 40 అడుగులు. మొత్తం విస్తీర్ణం: 600చదరపు అడుగులు.

హద్దులు: తూర్పు: సి.సి. రోడ్డు మరియు తోటకూర అప్పలనర్సయ్య శ్లాబ్ ఇల్లు, పడమర: పంచాయతీ నీటి ట్యాంక్, ఉత్తరం: జీరు తాతయ్యలు శ్లాబ్ ఇల్లు, దక్షిణం: గొర్ల రాములు శ్లాబ్ ఇల్లు.

మీ విశ్వాసపాత్రుడు,

(అధీకృత అధికారి) హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం : రాజాం టీడీపీ కార్యాలయంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజలు రాగా వారి వద్ద నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు. సీఎం చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆదర్శనగర్, నవ్యనగర్ లలో పాలు అభివృద్ధి పనులపై మరిపు జగన్ మోహన్, గంది గోపి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

పశువులకు వాక్సినేషన్

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో అరసబలగ గ్రామ పంచాయితీలో సర్పంచ్ కొరగంజి సాయిరాం ఆధ్వర్యంలో మండల పశు సంవర్ధక శాఖా ద్వారా గ్రామంలో పశువులకు వాక్సినేషన్ వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు చీకటిపేట సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ చప్ప మధు పాల్గొన్నారు అని సర్పంచ్ సాయిరాం విలేకర్లతో తెలిపారు.

చలివేంద్రం నిర్వహణ

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో జగన్నాధవలస గ్రామ సర్పంచ్ ప్రతినిధి గోందాల వెంకట్రావు, ఆ గ్రామ ఉపాధ్యాయులు చేతుల మీదగా శనివారం చలివేంద్రం కేంద్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు మాట్లాడుతు స్వాచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా జగన్నాధవలస గ్రామంలో చలివేంద్రం పెట్టడం ముఖ్య ఉద్దేశం ఏమంటే పరిసర ప్రాంతాల విద్యార్థులకు దాహం తీర్చేందుకు కొంత ఉపయోగం పడుతుంది అని, అప్పుడే వడగాల్పులు మొదలైయ్యాయి అని ఈ విష్యం దృష్టిలో పెట్టుకుని ప్రజలకు దాహం తీరేందుకు ఈ చలి వేంద్రం ఉపయోగ పడుతుందని గోందాల వెంకట్రావు తెలిపారు. తనతో పాటు గ్రామ సెక్రటరీ, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వీరాంజనేయస్వామీ తీర్ధమహోత్సవం

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని దేశపాత్రునిపాలెం జన్నల్లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థమహోత్సవ వేడుకలు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు స్వామివారికి ఉదయం నుంచి భక్తిశ్రధలతో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం తీర్ధమహోత్సవంలో భాగంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏడువాక నారాయణ, మాజీ సర్పంచ్ బొడ్డు అప్పారావు, ఇల్లపు రమణ, గ్రామపెద్దలు చిన్ని, ఎల్ఐసి రమణ, ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మారికలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కార్యక్రమాల పంచాయతీ శివారు గిరిశిఖర మారిక గ్రామంలో వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.అజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 40 సంవత్సరాలు పైబడిన స్త్రీ పురుషులకు సికిల్ సెల్ ఎనీమియాకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ, ఉప సర్పంచ్ దుల్ల అప్పన్న, హెచ్ ఎస్ వి వెంకటరమణ, సిహెచ్‌ఓలు ఎస్ గమ్య, జ్యోతి, అయ్యప్ప స్వామి, పార్థసారథి, హెచ్ ఏ సుధానాయుడు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పి.ఎస్.ఆర్ స్కూల్‌లో నాలెడ్జి క్వెస్ట్ 2025 పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణం లోని రింగ్ రోడ్ పి.ఎస్.ఆర్. స్కూల్‌లో శనివారం నాలెడ్జి క్వెస్ట్ 2025 పోటీలను నిర్వహించారు. ఈపోటీలను పాఠశాల కరెస్పాండెంట్ పాకాలపాటి సన్యాసిరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పతివాడ హెడ్ మాస్టర్ సిహెచ్. అరుణ కుమారి, జిల్లా పరిషత్ ఇంగ్లీష్ అసిస్టెంట్ డి.శ్రీనివాసరావు పరిశీలకు లుగా పాల్గొన్నారు. ఈ పోటీలకు పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో సీనియర్, జూనియర్ విభాగాలలో విజేతలుగా నిలిచిన టాపర్‌కి రూ. 1000/-, రెండో స్థానంలో నిలిచినా విద్యార్థికి రూ.800/-, మూడో స్థానంలో నిలిచినా విద్యార్థికి రూ.600/-, నగదు పారితోషికాన్ని జిల్లా విద్యా శాఖాధికారి చేతులమీదుగా అందజేయనున్నట్టు కరెస్పాండెంట్ పాకాలపాటి సన్యాసి రాజు తెలిపారు.

గ్రామగ్రామాన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం రాజాం పట్టణంలో సిఎంఆర్ జ్యుయలరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజాం పాత బస్టాండ్ లో స్వచ్ఛ 'ఆంధ్ర - స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని ప్రారంభించి మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిసరాలను పరిశుభ్రం చేసారు. స్వర్ణ ఆంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పల్లెలు, పట్టణాలలో ఎక్కడా పారిశుధ్య సమస్య ఉండకుండా మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు ఏర్పాటు చేసుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజలు పట్టణ, గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రంగా ఉండడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించినట్లు అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, నంది సూర్య ప్రకాశరావు, దూబ ధర్మారావు, శాసపు రమేష్ కుమార్, దుప్పలపూడి శ్రీను, మరిపి జగన్మోహన్రావు, కొయ్యన జగదీష్, ముగడ శ్రీను, రౌతు వెంకటరమణ, రఘు మండల గణపతి, కొయ్యన జగదీష్, రమేష్, బిజెపి నాయకులు మిత్తిరెడ్డి మధుసూదన్ రావు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని వేపాడ గురుకుల పాఠశాలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమం పాఠశాలల విద్యార్థులచే శనివారం ఘనంగా నిర్వించారు. ముందుగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చెయ్యించి, క్లాస్ రూంలు, నివాస రూమ్స్, శుభ్రంచేయించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణంపరిరక్షణకు ప్రతిన భూనారు. విద్యార్థులకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ సంబంధించి అవగాహన కల్పిచారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చెయ్యటం, చేతులు శుభ్రం చేసుకోవడం వంటివి విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాలలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఆహారం వృథా కాకుండా విద్యార్థులకు అవగాహన కలిగించారు. మెస్ దగ్గర ఉన్న వ్యర్థపదార్థాలు ద్వారా కంపోస్టు పిట్టులు ఎరాప్తుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజాం : స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమం సందర్భంగా శనివారం స్థానిక జీఎమ్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారిద్దాం - రీ యూసబుల్ వస్తువులను వినియోగిద్దాం అనే అంశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రంలో ప్రిన్సిపాల్ డా.సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ "ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ప్రమాదం వాటిల్లిందని, ప్రతి సంవత్సరం లక్షలాది టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లో, నదుల్లో, భూమిలో చేరుతున్నాయని అన్నారు. ఇది జంతువులకు, పక్షులకు మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ కోసం సహజవనాలతో కూడిన ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని సూచించారు. "సీసాలు, కాగితం, గాజు, గుడ్డ వంటి పర్యావరణానికి అనుకూలమైన పదార్థాలను ఉపయోగించడం తప్పనిసరి అని విజ్ఞప్తి చేసారు. పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు చిన్న చిన్న బహుమతులు, ప్రోత్సహకాలను ఇవ్వడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్ట వచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ప్లాస్టిక్ వినియోగం ద్వారా దుషఫలితాలను వివరించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జి.ఎం.ఆర్.ఐ.టి అసోసియేట్ డీన్ - స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ వి.రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె వి ఎస్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి ఎచ్ . అరుణ్ కుమార్, రాజాం

మునిసిపల్ ఆఫీస్ సిబ్బంది, బుచ్చింపేట సచివాలయ సిబ్బంది గ్రామ యువత, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో ఉన్న సీతం

ఇంజినీరింగ్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఇంజినీరింగ్ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ తన రెగ్యులర్ మూడవ-శనివారం క్లీన్-అప్ డ్రైవ్‌లో భాగంగా తన క్యాంపస్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, వాలంటీర్ల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యానికి సాక్ష్యమివ్వబడింది, పరిశుభ్రత , పర్యావరణ అవగాహనను పెంపొందించే లక్ష్యంలో అందరూ ఐక్యంగా ఉన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ సతీష్‌కుమార్ పరిశుభ్రత, స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు వాలంటీర్లు కళాశాల ప్రాంగణం, సమీప ప్రాంతాలను శుభ్రం చేయడంలో చురుకుగా నిమగ్నమై, వ్యర్థాల నిర్వహణ, బాధ్యతాయుతమైన పారవేసే విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీతమ్ డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అంకితభావాన్ని ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దడంలో తమ కృషిని కొనసాగించాలని కోరారు. పరిశుభ్రతను కాపాడుతామని, సమాజ భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

తెర్లాం : తెర్లాం మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్

హేమంత్‌కుమార్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా ప్రజలు భాగస్వామ్యంతో పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మొక్కలు నాటుదాం పర్యావరణం కాపాడదాం, ప్లాస్టిక్ వద్దు కాటన్ ముద్దు, మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత మనందరి సామాజిక బాధ్యత అని అవగాహన కల్పించి ప్రమాణం చేయించడమైనది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు ఎమ్ఈఓ జే.తిర్నాదరావు, పశు వైద్య అధికారి నరేంద్ర, ఈఓపిఆర్డీ, సూపరెండెంట్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: డెంకాడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో

శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగానికి బదులు ప్రత్యామ్నాయం వాడుకోవలసిందిగా స్టాల్స్ పెట్టి గృహ యజమానులకు షాపు యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పినతాడివాడ పెదతాడివాడ గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పద్మావతి ఎంపీడీవో భవాని ఈవోపీఆర్ డి శ్రీనివాసరావు ఎంపీపీ. బంటుపల్లి వాసుదేవరావు గ్రామ సర్పంచులు లెంక లక్ష్మణరావు పతివాడ గౌరీ ఎంపీటీసీ తెలుగుదేశం నాయకులు పాణిరాజు జనసేన నాయకులు రమణ రొంగలివెంకటరావు రమణ (సత్తిబాబు) పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేధించి కాలుష్యాన్ని నివారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇప్పలవలస సురేష్ అన్నారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం నేరంగా పరిగణించబడుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేయబడుతుంది అన్నారు... అనంతరం బోర్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణ పై పలు నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్పంచ్ సుధారాణి ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు, కోట్ల కృష్ణ పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ : గంట్యాడ మండలం మదనాపురం గ్రామంలో

శనివారము రాష్ట్ర ఎమ్మెస్ ఎంఇ సెర్ప్ వ్యవహారాలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సదర గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు తమ తమ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు నిచ్చి ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెలలో వచ్చు మూడవ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మానవ మనుగడకు పాలు తిన్ సంచల వాడకం పర్యావరణానికి మరియు భూసారానికి తీవ్ర నష్టము వాటిల్లు నని అన్నారు. పాలిటిన్ కవర్ల వాడుట వలన సుమారు 50 సంవత్సరములు వరకు నిర్వీర్యం అగుట కష్టమని అన్నారు. మరియు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు నేటీ వరకు పరిష్కారం కానీ కొన్ని సమస్యలపై వాటి పరిష్కారం కొరకు మంత్రి శ్రీనివాసుని అడిగారు అందులో కొన్ని సమస్యలు ఇప్పటికే పరిష్కారం అయ్యాయని నేటికీ పరిష్కారం కానీ కొన్ని సమస్యలు బడ్జెట్ సమయంలో రూపకల్పన చేసి పరిష్కారం చేయుటకు సంసిద్ధతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి తహసీల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఆర్ డబ్ల్యు ఎస్ జె ఈ నాని బాబు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులైన గంట్యాడ భాస్కర్ నాయుదు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుదు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంది చిన్న రాము నాయుడు అల్లు విజయకుమార్ కళ్ళేంపూడి జగన్నాథం, సంక్రాన పైడిరాజు. గ్రామ సర్పంచ్ జాగరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస : మండలంలోని కంటకాపల్లి వద్దనున్న శారద

పరిశ్రమలో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణఆంధ్ర.. స్వచ్ఛఆంధ్ర.. కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు గాను సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించడం, తడి- పొడి చెత్తను వేరు చేయడంపై ప్రతిజ్ఞ చేశారు. కంటకపల్లి హైస్కూల్లో సింగల్ యూస్ ప్లాస్టిక్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కర్మాగార అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ మోహన్, సీనియర్ జీఎం విజయభాస్కర్, సీనియర్ జీఎం శత్రుగ్నసింగ్, జీఎం సాయి వెంకటేష్, డీజీఎం సూర్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్వహించారు. ముందుగా ఐటిఐ గదులలో, ఆవరణలో ఉన్న అన్ని ప్లాస్టిక్ సంచులను చెత్తను దగ్ధం చేశారు. ఐటిఐ విద్యార్థులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేసి బీసీ కాలనీ వీధుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగినది. తదుపరి క్విజ్ కూడా స్టూడెంట్స్‌కి నిర్వహించడం పోటీలు నిర్వహించారు. కలెక్టర్ బి

ఆర్ అంబేద్కర్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించామని ప్రిన్సిపాల్ టీ.వి. గిరి తెలియజేసారు. మొత్తం 176 మంది స్టూడెంట్స్ పాల్గొన్నారని తెలిపారు.

విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల

నారాయణ పబ్లిక్ పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పరిసర ప్రాంతమంతా మొక్కలకు నీరు పోసి వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నారాయణరావు మొయిద నారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం ద్వారా పాఠశాల పరిసర ప్రాంతమంతా శుభ్రంగా ఉంచుకోవడం జరుగుతుందన్నారు. దీనివలన విద్యార్థులు ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు మానసిక వికాసానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ జీవనరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెలా మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రాథమిక కార్యాలయాలలో వాటి పరిధిలో గల సచివాలయాలన్నిటిలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలంతా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం భవిష్యత్తును రక్షిద్దాం అనే నినాదాలతో కార్యాలయం ఆవరణమంతా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ డాక్టర్ కే సత్యనారాయణ, సి సి రాజు ,డిప్యూటీ డిఇ ఎం ఓ ఎస్ రమణ, సత్తిరాజు తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గరివిడి : స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా

ఇంజనీరింగ్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జేఎన్‌టీయూ-జీవీ సూచనలు మేరకు కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రతీ నెల 3వ శనివారం జరుగుతున్న "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం 'ప్లాస్టిక్ ఒకసారి వినియోగంపై నియంత్రణ, ప్లాస్టిక్‌ను పునర్వినియోగించడం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులకు" ప్లాస్టిక్ ఒకసారి వినియోగంపై నియంత్రణ మరియు ప్లాస్టిక్ ను పునర్వినియోగించడం" అనే అంశంపై వ్యకృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ పెనుముప్పుగా మారిందని, ప్లాస్టిక్ వినియోగిస్తున్న నేపథ్యంలో అనేక సమస్యలు ఉత్తమవుతున్నా యని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని తెలిపారు. ఒకవేళ ప్లాస్టిక్ ను వినియోగించవలసిస్తే జీవ విచ్ఛిన్నమైన మరియు రీసైక్లబుల్ ప్లాస్టిక్స్‌ని వాడవలెని తెలిపారు. అలాగే ప్లాస్టిక్‌కు బదులు పేపర్ కవర్స్, క్లాత్ సంచులు వినియోగించాలని తెలిపారు. ఈ సందర్భంగా వైస్.ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణానికి, జంతువులకు, వ్యవసాయానికి ఎటువంటి ముప్పు వాటిల్లుతుందో అవగాహన కల్పించారు. మానవాళి మనుగడకు ముప్పుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారిని ప్రతి ఒక్కరూ తరిమికొట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో జి.అనిల్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్తలు ఆర్.శివ, ఎన్.శివ వాలంటీర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములయ్యారు.

ప్లాస్టిక్ నిషేధం అమలుకు ప్రజలు సహకరించాలి

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు

విశాలాంధ్ర-మెరకముడిదాం : ప్లాస్టిక్ నిషేధం అమలు చేయటానికి ప్రజలు అందరూ సహకరించాలని మెరక ముడిదాం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు పరిషత్ అభివృద్ధి అధికారి జి భాస్కర్ రావు కోరారు. శనివారం నాడు గర్భాం గ్రామంలోగల రామ మందిరం వద్ద స్థానిక సర్పంచ్ గర్భాపు గాబ్రియేలు అధ్యక్షతన స్వచ్ఛాంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు హాజరు అయిన ప్రజలునుద్దేశించి ఎంపిడీఓ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం, తడిచెత్త, పొడి చెత్త సేకరణ అంశాలుపై ప్రజలుకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటం చాలా అనర్ధాలు వున్నాయని ప్రజలుకు తెలిపారు. అందువలన ప్లాస్టిక్ సంచులును వాడకుండా, గోనుసంచులును వాడాలని ప్రజలుకు సూచించారు. ఈఓపీఆర్డీ విశ్వనాదం మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం నివారించుటకు గ్రామంలో ప్రతీ ఒక్కరూ వ్యర్థాలు నిర్వహణలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ ప్రజలు చెత్తను రోడ్లుపై గాని, కాలువల్లో గాని వేయ కూడదని అన్నారు. ఇది చట్ట రీత్యా నేరం అని ప్రజలుకు వివరించారు. ఇలా చేసిన వారికి పంచాయతీ జరీమానా విధించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రావు, ఏపీఓ నరేంద్ర కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ శివబాబు, మాజీ ఎంపిపి తాడ్డి సన్యాసినాయుడు, మాజీ సర్పంచ్ తాడ్డి వేణుగోపాల రావు, మండల టిడిపి నాయకులు తాడ్డి చంద్రశేఖర్, శ్రీధర్, వైసీపీ నాయకులు ఎస్ శ్రీనివాసరావు, సచివాలయం, అంగన్వాడీ లు సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

50 మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-రామభద్రపురం : అక్రమంగా తరలిస్తున్న 50 మద్యం బాటిల్లను పట్టుకొని సీజ్ చేశామని స్థానిక ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలలో భాగంగా విన్నవలస గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా అతను తనిఖీ చేయగా 50 మద్యం సీసాలు పట్టుబడ్డాయి. తనపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-మెంటాడ: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు భవిష్యత్తు ఇవ్వడమే మన లక్ష్యంగా కావాలని శనివారం యం.పి.డి.ఓ ఏ.బానుమూర్తి అన్నారు. శనివారం మండలం లో ఆగూరు గ్రామంలో ఎంపీడీఓ ఏ.బానుమూర్తి యం.ఆర్.ఓ కోరాడ శ్రీనివాసరావు అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అధికార్లు సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వడం మనందరి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్ వాడడం అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. ఇది మితిమీరితే క్యాన్సర్ బారిన వడే అవకాశం ఉందన్నారు. పారిశుధ్యంలో అధునాతన సాంకేతిక విధానాలను వినియోగించాలని సూచించారు. ప్రజలు మరియు అధికారులు సమిష్టి కృషితో స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమని ప్లాస్టిక్ వల్ల కలిగే ముప్పును ప్రజలు గ్రహించవలసిన సమయం ఆసన్నమైనదని ఉన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను వాడకాన్ని తగ్గించి, బుట్ట సంచులను వాడాలని సూచించారు. అలాగే ఇళ్లలోని చెత్త చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి, ప్లాస్టిక్ రహిత సంచులను పంపిణీ చేశారు. అలాగే వీదుల్లో ఆవరణంలో చీపురు పట్టి చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి విమల కుమారి యం.ఇ.ఓబి2 శివాజీ వర్మ పంచాయతీ కార్యదర్శి రామయమ్మ ఏ.పి.ఓ చిన్నప్పయ్య ఏ.యన్.యమ్ ఆసుపత్రి సిబ్బంది సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సన్మార్గంలో జీవించకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు, ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్లకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలని అధికార్లును జిల్లా ఎస్పీ అదేశించారు. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్లయితే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని అధికారులను ఆదేశించారు. నేర ప్రవృత్తిని విడనాడకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. అదే విధంగా వివిధ బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను వారు నివాసం ఉంటున్న పరిధిలో పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరా తీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందుపర్చాలని, వారి వివరాలను, ఫోటోలను సిసిటిఎన్ఎస్ లో నిక్షిప్తం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని ఓసిలను, రౌడీలను స్టేషనుకు పిలిచి, వారి నేర ప్రవర్తన, గురించి జీవనోపాధి, చేస్తున్న వృత్తులు గురించి ఆరా తీసి, రికార్డుల్లో వివరాలను నమోదు చేసారు.

సహకార సంఘాలే రానున్న రోజుల్లో కీలకం

పావుగంటలోనే రైతుకు రుణం ఇచ్చే పరిస్థితి వుండాలి
అంతా ఆన్‌లైన్ లోనే ఇకపై కార్యకలాపాలు : సహకార కమిషనర్ ఏ.బాబు
పోలిపల్లి రైతు సేవా సహకార సంఘం సందర్శన

విశాలాంధ్ర-భోగాపురం : రానున్న రోజుల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం కానున్నాయని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ డా.ఏ.బాబు అన్నారు. ఈ సంఘాల ద్వారానే కేంద్ర పథకాలు అమలు చేయాలని కేంద్రం యోచిస్తున్నట్టు చెప్పారు. బోగాపురం మండలం పోలిపల్లి రైతు సేవా సహకార సంఘాన్ని సహకార శాఖ కమిషనర్ డా.ఏ.బాబు శనివారం సందర్శించి కంప్యూటరీకరణ ప్రక్రియపై ఆరా తీశారు. సహకార సంఘాల్లో పెద్ద ఎత్తున సభ్యులను చేర్పించేందుకు కృషిచేయాలని సహకార బ్యాంకు సిబ్బందిని, ప్రజాప్రతినిదులను కోరారు. రానున్న రోజుల్లో అంతా ఆన్‌లైన్ లోనే సంఘాల కార్యకలాపాలు జరుగుతాయని చెప్పారు. సంఘ సభ్యుల ఇకెవైసి నమోదు ప్రక్రియ పూర్తయ్యిందని, వేలిముద్ర వేయగానే ఆయా సభ్యునికి వున్న భూముల వివరాలు అందులో కనిపిస్తాయన్నారు. దీనిని వినియోగించుకొని రానున్న రోజుల్లో సహకార సంఘానికి రుణం వచ్చిన వారికి పదిహేను నిముషాల్లో మంజూరు చేయాలని చెప్పారు. ఈ జిల్లాలో సహకార సంఘాల కంప్యూటరీకరణ దాదాపుగా పూర్తి కావచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఇ-పిఏసి పాస్ పుస్తకాన్ని సహకార కమిషనర్ ఏ.బాబు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఆర్.డి.ఓ. కీర్తి, డిసిసిబి సిఇఓ ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి:కమిషనర్ రామప్పలనాయుడు

విశాలాంధ్ర-రాజాం : రాజాంలో స్వర్ణభారత్-స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నటరాజ్ కళ్యాణ మండపంలో వ్యాపారులు, వివిధ వర్గాల వారితో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధం పై అందరూ సహకరించాలని త్వరలో రాజాం మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం వారం, పది రోజులలో అమలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు ప్రకటించారు. ప్లాస్టిక్ స్టిక్స్‌కు బదులుగా 'చెక్క స్టిక్స్' వాడాలన్నారు. దర్మాకోల్ కప్లు వాడడం మంచిది కాదన్నారు. మీల్స్ ప్లేట్లలో ఒకవైపు పేపర్ ఉన్నప్పటికీ, రెండోవైపు ప్లాస్టిక్ రేపర్ ఉంటోందని, దానిని కూడా నిషేధించినట్టు తెలిపారు. టీ గ్లాస్‌లు పేపర్ వాడుతుండడం మంచిదే అయినప్పటికీ, గాజుగ్లాస్‌లు వాడకం చేయడం చాలా మంచిదన్నారు. వేడినీటిలో గ్లాస్‌లు కడిగి, టీ ఇవ్వాలంటూ టీ దుకాణాల వారికి సూచించారు. ఈవిధంగా రాజాం మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ ఎస్.కృష్ణంరాజు, ఎంపిడిఓ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం సామాజిక బాధ్యతగా పరిగణించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇనెస్పెక్టర్ చేగొండి ప్రసాద్, టిపిఓ తేజేశ్వరరావు, బీజేపీ నాయకులు మిత్తిరెడ్డి ముధుసూధనరావు, వ్యాపారవేత్తలు కొత్త శ్రీనివాసరావు, వాకచర్ల తాతయ్యలు, పలువురు వ్యాపారులు, పళ్లదుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలలో విద్యార్థులు, తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పరీక్షలు అనేవి ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన దశ కావున పరీక్షల్లో విద్యార్థులు తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం విద్యార్థులకు అత్యంత కీలకమైనదిగా ఉంటుందని సరైన ప్రణాళిక, మానసిక స్థైర్యం, శారీరక ఆరోగ్యం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా చూడాలన్నారు ముఖ్యంగా విద్యార్థులుచదువులో క్రమశిక్షణ పాటించడం,పరీక్షలకు కొద్ది సమయం ముందు కొత్త విషయాలను చదవడం కాకుండా ఇప్పటివరకు చదివిన అంశాలను పునరావృతం చేయడం, ముఖ్యమైన పాయింట్లను నోట్స్ రూపంలో రాసుకోవడం, ప్రాముఖ్యత కలిగిన ప్రశ్నలను గుర్తుంచుకోవడం మంచిదన్నారు. కఠినమైన విషయాలను ముందుగా పూర్తి చేయాలనిరాత్రివేళల్లో ఎక్కువ సమయం చదవడం కన్నా, ఉదయం తెల్లవారుజామున చదవడం మంచిదన్నారు. పరీక్షల భయం నుంచి బయటపడేందుకు యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి చేయాలన్నారు. విద్యార్థులుపరీక్షా కేంద్రానికి వెళ్లే ముందుహాల్ టికెట్, పెన్నులు, స్కేల్, కెల్కులేటర్ (అవసరమైతే) మొదలైనవి సిద్ధంగా ఉంచుకోవాలని, పరీక్షా కేంద్రాన్ని ముందుగా సందర్శించి మార్గాన్ని తెలుసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రానికి కనీసం 30 నిమిషాల ముందు చేరుకొని పరీక్షా హాలులో ఇతర విద్యార్థులతో మాట్లాడకుండా మౌనంగా, ప్రశాంతంగా ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ఇతరులతో పోల్చకుండా, వారి సామర్థ్యాన్ని అర్థం చేసుకోని వారినలో స్ఫూర్తిపరచాలి, మానసిక మద్దతు ఇవ్వాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సులభంగా చేరుకునేందుకు అవసరమైన సహకారం అందించాలి. ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకొని వారు ప్రశాంతంగా పరీక్ష రాయగలిగేలా సహాయపడాలన్నారు.

గ్రామ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ

విశాలాంధ్ర-వేపాడ : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు తమ వంతు బాధ్యత తీసుకొని గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని అరిగిపాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ కోరారు.గ్రామాల్లో నెలలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే సువర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ హనుమంతు సన్యాసిరావు, మాజీ ఎంపిటిసి దుల్ల వెంకటరమణ,దుల్ల సన్యాసిరావు,నాయుడు బాబు, నాగరాజు, పాల్గొని చీపిరి పట్టి గ్రామంలో చెత్తను ఊడ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సరస్వతి, పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రిలో ఎమ్మెల్యే బేబీనాయన పరామర్శ

విశాలాంధ్ర-బొబ్బిలి : ఫ్లైఓవర్ పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరో ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి వెళ్లి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పరామర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశిభూషణ్ మరియు డ్యూటీ డాక్టర్లతో మాట్లాడి గాయపడిన వారి పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు.. ఆర్డీవో రామ్మోహన్‌రావు తహశీల్దార్ ఎం.శ్రీను ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను పరామర్శించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం గాయపడినవారిని 108లో విశాఖపట్నం పంపేందుకు అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.ఎమ్మెల్యే బేబీనాయన, ఆర్డీవో, తహశీల్దార్ దగ్గరుండి క్షతగాత్రులను 108లో విశాఖ తరలించారు.

వివాహ వేడుకకు హాజరైన జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో నరసయ్య పేట పంచాయతీ సర్పంచ్ పెనుమజ్జి అప్పలనారాయణ మామయ్య గారైన తాడేల సన్యాసప్పలనాయుడు అబ్బాయి వివాహ వేడుకకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు, మండల అధ్యక్ష ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు కొర్లాం సర్పంచ్ బూర్లె నరేష్ కుమార్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇండస్ టవర్స్ స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రోగ్రాం ఆవిష్కరణ

విశాలాంధ్ర-గంట్యాడ : మండలంలో మదనాపురం గ్రామంలో ఏపీ మోడల్ పాఠశాలలో ఎమ్మెస్ ఎంఈ సెర్ఫ్ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇండస్ టవర్స్ స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రోగ్రాం శనివారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు అత్యంత క్రమశిక్షణతో చదువుకొని తమ భవిష్యత్తును ఉజ్వలమైన రీతిలో దిద్దుకోవాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలు, ఎన్ సి సి స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో పాల్గొని దేశభక్తిని, సమాజం పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని అన్నారు విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నచో ప్రిన్సిపాల్ లేదా పేరెంట్ కమిటీ అధ్యక్షులకు తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కిట్లు ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఇండస్ టవర్స్ సీఈవో దిలీప్ టెక్నికల్ ఎండి తేజ రామ్మోహన్ రావు జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్య నాయుడు సమగ్ర శిక్ష ఏపీ సి డాక్టర్ ఏ రామారావు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ ఆర్ కె రావు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ ఆలయ 19వ వార్షికోత్సవం

బారీ అన్నసమారాధన పాల్గొన్న వేలాదిమంది భక్తులు
ఉత్సాహభరితంగా మహిళా కోలాటం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వావిలపాడు గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ 19వ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ సమీపంలో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయగా వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు.అలాగే అనకాపల్లి జిల్లా కోరువాడ గ్రామానికి చెందిన మహిళల మహిళ కోలాటం ఏర్పాటు చేయగా చూపరులను ఉత్సాహ బరితంగా కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గుంటపల్లి దేముడు నాయుడు, బోను శ్రీనివాసరావు, బోడ్డు వెంకట్రావు(టిక్కుడు) గుంటపల్లి గోవింద,బోజంకి దేముడు బాబు, బోజంకి ఈశ్వర రావు,బొడ్డు రాపునాయుడు, పోలుపర్తి వెంకటరాపు,భూడి వెంకటరాపు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు

ఎస్. కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి
19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.12,98,769లు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -లక్కవరపుకోట: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎస్ . కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు శనివారం మండల కేంద్రంలోని నియోజకవర్గం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి రూ.12,98,769లు 19 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య సహాయం పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు ఈ రకమైనటువంటి ఆర్థిక భరోసా కల్పిస్తూ అందరూ అనారోగ్యం నుంచి బయటపడి మెరుగైన వైద్యం పొందాలని ఈ సహాయం అందించనున్నారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ముఖ్యమంత్రి ముందు ముందుకు మనందరికీ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కే బి ఏ రాంప్రసాద్, ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జివిస్ నాయుడు, ఎల్కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, ఎల్కోట మాజీ ఎంపీపీ కేవీఆర్ మూర్తి, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ముగిసిన ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం

- పోటాపోటీగా సాగిన ఎడ్ల పరుగు పందాలు
- యువతను అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామ ఆరాధ్య దైవం శ్రీముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం గురు, శుక్ర, శనివారాలలో నిర్వహించగా నేటితో అత్యంత వైభవంగా ముగిసింది. శనివారం మూడవరోజు తీర్థ పండుగను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎడ్ల పరుగు ప్రదర్శన ఏర్పాటు చేయగా పోటీలలో గెలిపించిన విజేతలకు నగదు బహుమతులను గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సాయంత్రం 5గంటల నుంచి బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయగా యువతను ఆకట్టుకుంది. అలాగే రాత్రి 8 గంటల నుండి రామాంజనేయ యుద్ధం అనే పౌరాణిక నాటకాన్ని ఏర్పాటు చేయగా పెద్దలు తిలకించారు.ఈ మూడు రోజుల తీర్థ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు గాను చుట్టుపక్కల గ్రామ ప్రజలకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈనెల 15 నుండి ఒంటి పూట బడులు ప్రారంభం

యం.ఇ.ఓ బి2యు.వి.యస్ ప్రసాదు వర్మ

విశాలాంధ్ర - మెంటాడ: మండల పరిధిలో ఉండే ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు ఈనెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారులు యు.వి.యస్ ప్రసాద్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒంటి పూట బడులు (మార్నింగ్ స్కూల్) ఉదయం 7:45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలను నిర్వహించాలని తెలిపారు. ఎండాకాలం అధికంగా ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధలు కనపరచాలని తెలిపారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తగిన సూచనలు, సలహాలు తప్పక ఇవ్వాలని తెలిపారు. పాఠశాల అయిపోయిన తర్వాత ఎటువంటి అదనపు తరగతులు నిర్వహించరాదని వారు తెలిపారు. అలా నిర్వహిస్తే ఆ పాఠశాల హెడ్మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోబడునని వారు తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా ఒంటిపూట బడులను తప్పక అమలు చేయాలని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులకు సర్క్యులర్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఎండ అధికంగా ఉన్నందున, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోట్టాపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణిని శనివారం కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గోట్టాపు చిన్నం నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గుమ్మడి సంధ్యారాణి గిరిజనుల, స్త్రీ శిశు సంక్షేమ శాఖా ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంక్షేమ నాయకులు బొత్స వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌పిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పొడుగు రామకృష్ణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బాలల హక్కుల పరిరక్షణ వేదిక చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం సిఆర్‌పిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పొడుగు రామకృష్ణను ఎన్నుకున్నారు ఇటీవల జరిగిన నూతన కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జి దామోదర్‌రావు ఆయనను ఎన్నుకున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలి

- ఎంఈఓలు సూర్యనారాయణ మూర్తి, విజయ్ కుమార్
- ఘనంగా సరస్వతీ శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాలని ఎంఈఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ సూచించారు. పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ధ్యేయంగా సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శనలు అతిథులను, తల్లిదండ్రులను అలరించాయి. ప్రధానాచార్యులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఉమాబాలాజి, భీమిలి డైట్ కళాశాల అధ్యాపకులు సారిపల్లి త్రినాథ్ రావు, శిశుమందిర్ సమితి ప్రతినిధులు ప్రసాద్, సీతారాములు, సత్యం, రోటరీ క్లబ్ కార్యదర్శి శంకర్ రెడ్డి, అమ్మ సొసైటీ సభ్యులు పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.